
సాక్షి
పల్నాడు
మంగళవారం । 1 । జూలై । 2025



ఆలయ నిర్మాణానికి విరాళం

నరసరావుపేటరూరల్:ఇస్సప్పాలెంలోని మహంకాళి ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన దొడ్డ రఘురామిరెడ్డి, శాంతకుమారి దంపతులు రూ.2.50,000 అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్:నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 514.20 అడుగుల వద్ద ఉంది. ఇది 138.9118 టీఎంసీలకు సమానం.



కరపత్రాల ఆవిష్కరణ

ఇంద్రకీలాద్రి(విజయవాడ): ఇంద్రకీలాద్రిపై 8వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శాకంబరీ ఉత్సవాల కరపత్రాలను ఆలయ ఈవో శీనానాయక్ సోమవారం ఆవిష్కరించారు.

చిరుద్యోగులపై కక్ష సాధింపు

విద్యుత్ సబ్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లపై కూటమి ప్రభుత్వం వేటు

- వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులన్న సాకుతో చర్యలు
- ఉద్యోగం పోవడంతో బలవన్మరణానికి పాల్పడిన వేల్పూరుకి చెందిన గిరిజన యువకుడు తిరుపతిరావు
- ఏ తప్పు చేయకపోయినా కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా తొలగింపు
- జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోయిన యువత
- వారి స్థానంలో రూ.లక్షలు వసూలు చేసి కొత్తవారికి అవకాశం
- సత్తెనపల్లి, వినుకొండ నియోజవర్గాలలో మితిమీరిన కూటమి నేతల వేధింపులు



నకరికల్లు మండలం చేజర్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్

సాక్షి, నరసరావుపేట: బాబు వస్తే జాబు వస్తుందని ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగులను తొలగించి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది. గత ప్రభుత్వంలో నియామకాలు జరిగాయన్న ఒకే ఒక్క సాకుతో వందలాది మందిని ఉద్యోగాల నుంచి తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, డీఆర్‌డీఏ అనుబంధ సిబ్బంది, రేషన్ డీలర్లు, ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే ఎండీయూ వాహన సిబ్బంది, గ్రామ, వార్డు వలంటీర్లు, మార్కెట్‌యార్డు సిబ్బంది ఇలాంటి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని కూటమి నేతల ప్రోద్బలంతో తొలగించారు. ఇదే కోవలో విద్యుత్ సబ్‌స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వారిపై వేటు వేసి వేధిస్తోంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో షిఫ్ట్ ఆపరేటర్లను తొలగించి కూటమి నేతలు సిఫార్సు చేసిన వారికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. అకస్మాతుగా ఉద్యోగాల నుంచి తొలగించడంతో షిఫ్ట్ ఆపరేటర్లు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లి మానసికంగా కృంగిపోతున్నారు. ఏ తప్పు చేయకపోయినా, కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా ఉద్యోగాల నుంచి తప్పిస్తున్నారు. ఉద్యోగాల నుంచి తొలగించడంతో కుటుంబంలో సమస్యలు పెరిగి కాపురాలు కూలిపోతున్నారు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనై బలవన్మరణాల వరకు వెళుతున్నారు.

రూ.లక్షలకు ఉద్యోగాలు అమ్ముకుంటూ...

విద్యుత్ సబ్‌స్టేషన్లలో తొలగిస్తున్న ఉద్యోగాలు ముఖ్యంగా సత్తెనపల్లి, వినుకొండ నియోజకవర్గాలలో ఎక్కువగా ఉంటున్నాయి. ఆయా నియోజకవర్గాలలో కూటమి నేతలు ఈ వేధింపులు అధికంగా చేస్తున్నారని ఉద్యోగాలు కోల్పోయిన ఆపరేటర్లు వాపోతున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఏ సబ్‌స్టేషన్ నుంచి ఎవరిని తొలగిస్తున్నారు, వారి స్థానంలో కొత్తగా తీసుకుంటున్న వ్యక్తి ఎవరు, అతన్ని సిఫార్సు చేస్తున్న నేతల పేర్లతో కూడిన జాబితా సైతం తయారుచేశారు. ఇది బహిర్గతం అవ్వడంతో ఏ స్థాయిలో కూటమి నేతలు అరాచకం సృష్టిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. తొలగించిన స్థానాల్లో కొత్తవారిని నియమించేందుకు కూటమి నేతలు రూ.4-5 లక్షలు వసూలు చేసినట్టు సమాచారం.

వైఎస్సార్ సీపీ సానుభూతిపరులన్న సాకుతో...

విద్యుత్ సబ్‌స్టేషన్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడక ముందే షిఫ్ట్ ఆపరేటర్లుగా జిల్లాలో 200 మందికి పైగా పనిచేసేవారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారిని ఎవర్నీ తొలగించే కార్యక్రమం చేపట్టలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నియామక పరీక్షలో షిఫ్ట్ ఆపరేటర్లకు కొంత ప్రాధాన్యత ఇవ్వడంతో సుమారు 40 మంది దాకా జీఎల్‌ఎంలుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఈ క్రమంలో ఖాళీ అయిన పోస్టులలో మాత్రమే వైఎస్సార్‌సీపీ నియామకాలు చేపట్టింది. ఇందులో పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులైన బడుగు, బలహీన వర్గాలకు ఉద్యోగాలు కల్పించారు. సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం రాగానే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నియామకాలు పొందిన వారిపై కూటమి నేతలు కక్షకట్టారు. వారందరిని విద్యుత్‌శాఖ అధికారుల ద్వారా ఒత్తిడి చేయించి ఉద్యోగాల నుంచి ఒక్కొక్కరుగా తొలగించే కార్యక్రమం మొదలుపెట్టారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 40 మందిని తొలగించినట్టు సమాచారం. ఇదే క్రమంలో శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ఉయ్యాల తిరుపతిరావు(30) 2019లో వేల్పూరు విద్యుత్ సబ్‌స్టేషనులో కాంట్రాక్టు ఉద్యోగిగా పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తిరుపతిరావుకు తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన స్వాతితో మూడేళ్ల కిందట వివాహమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుపతిరావుపై అధికార పార్టీ నేతలు, ఉన్నతాధికారుల ఒత్తిళ్లు వేధింపులు ప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు ఈ ఏడాది ఏప్రిల్ 25 నుంచి తిరుపతిరావు ఉద్యోగం నుంచి తొలగించడంతో ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఒకవైపు ఉపాధి కోల్పోయి, మరోవైపు కుటుంబంలో కలతలు రావటం భార్యాభర్తల మధ్య విభేదాలు రావటంతో తిరుపతిరావు ఆదివారం రాత్రి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇది కూటమి ప్రభుత్వ హత్యేనని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఉద్యోగాలు కోల్పోయిన షిఫ్ట్ ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు.

కక్షతో తొలగించారు



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నా సోదరుడు రషీద్‌ను వినుకొండ పట్టణం నడిబొడ్డులో టీడీపీ గుండాలు నరికి చంపారు. ఇప్పటి వరకు నా కుటుంబానికి న్యాయం జరగలేదు. దీనిపై కోర్టులో పోరాడుతున్న నన్ను వేధించేందుకు కూటమి నేతలు తంగెడ సబ్ స్టేషన్‌లో 2010 నుంచి షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నన్ను తొలగించారు. అక్రమ కేసును బూచిగా చూపి నాపై కక్ష తీర్చుకుంటున్నారు. నాకు, నాకుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతాను.

–ఎస్‌కే ఖాధర్ బాషా,
తొలగించిన షిఫ్ట్ ఆపరేటర్, వినుకొండ

ఆత్మహత్యలే శరణ్యం...



ఐదేళ్లుగా చేజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నన్ను ఏ కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల వద్ద గోడు వెలిబుచ్చినా పట్టించుకున్న నాథుడు లేడు. పార్టీల పేరుతో బడుగు బలహీనవర్గాలకు చెందిన మాపై కూటమి నేతలు కక్షకట్టి ఉద్యోగాలు తొలగించి జీవితాలను రోడ్డు పాల్జేశారు. మమ్మల్ని విధుల్లోకి తీసుకోకుంటే ఆత్మహత్యలే శరణ్యం.

–బనావతు రవినాయక్, తొలగించిన
షిఫ్ట్ ఆపరేటర్, చేజర్ల సబ్‌స్టేషన్

వైఎస్సార్ సీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోపిరెడ్డి



సాక్షిప్రతినిధి,గుంటూరు: వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులుగా మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ వస్తోంది. ఒక కేసులో బెయిల్ తెచ్చుకుంటే మరో కేసు బనాయిస్తూ వస్తోంది. తెలుగుదేశం పార్టీ గ్రూపు తగాదాలలో జరిగిన హత్యలను కూడా పిన్నెల్లి సోదరులపై పెట్టి కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో సమన్వయం చేసుకుంటూ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముందుకువెళ్లనున్నారు.

న్యూస్‌రీల్

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ



నరసరావుపేట: కలెక్టరేట్‌లో సోమవారం జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే 2025–26 వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరించారు. జిల్లా మొత్తం వార్షిక రుణం లక్ష్యం రూ.22,035 కోట్లు కాగా, దీనిలో వ్యవసాయానికి రూ.16,131కోట్లు, చిన్నతరహా పరిశ్రమలకు రూ.2,608కోట్లు, ఇతర రంగాలకు రూ.482 కోట్లు, అప్రాధాన్యత రంగానికి రూ.2,814 కోట్లు లక్ష్యంగా నిర్ధారించారు. ఎల్‌డీఎం కేఎస్ రామ్‌ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు



నరసరావుపేట రూరల్: రాజ్యాంగ వ్యవస్థలను కించపరుస్తూ నిరాధార ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆర్థిక లావాదేవీల విషయంలో చిలకలూరిపేట పట్టణంలోని సాయి కార్తీక్ సెంటర్ నిర్వాహకుడు, ఎన్‌ఆర్‌ఐ రావి మురళీమోహన్ పోలీసులను, ప్రజాప్రతినిధులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టడంపై ఎస్పీ స్పందించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడారు. రావి మురళీమోహన్‌కు స్థానికంగా ఉన్న కొంతమంది ఆర్థికంగా చేయూతను అందించారని, దీనిపై వీరి మధ్య ఆర్థిక వివాదాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అప్పును చెల్లించాలని రుణదాతలు ప్రశ్నించడం జరిగిందన్నారు. ఆర్థిక వివాదాల పరిష్కారానికి పోలీసుల వద్ద కొన్ని కేసులు పెట్టారని వివరించారు. ఇందులో భాగంగా ఏడు రిట్ పిటీషన్, నాలుగు కంటెమ్ట్ కేసులు, హెబీయస్‌కార్పస్ పిటీషన్‌లు వేశారని ఎస్పీ వెల్లడించారు. ఎన్‌ఆర్‌ఐగా ఉన్న మురళీమోహన్ పోలీసుల మీద నిరాధార ఆరోపణలు చేయడంతోపాటు ఇక్కడి వ్యవస్థలను తప్పు పడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తన స్వప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయకపోతే నిరాధార ఆరోపణలు చేస్తామంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డులో మహాగణపతి విగ్రహం

108 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న అమరావతి ఉత్సవ కమిటీ

ప్రత్తిపాడు: వినాయచవితి పండుగను పురస్కరించుకుని గుంటూరు నగరం ఇన్నర్‌రింగ్ రోడ్డులో అతి పెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేయనున్నట్లు అమరావతి ఉత్సవ కమిటీ చైర్మన్ నరేంద్రరెడ్డి తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు వివరాలను వెల్లడించారు. 108 అడుగుల భారీ ఎత్తుతో నిర్మించనున్న విగ్రహానికి ఆగస్టు 27వ తేదీన ప్రతిష్ఠ చేసి అన్ని సంప్రదాయ పూర్వక హోమాలు, పూజలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వైస్‌చైర్మన్ రాజేష్, సెక్రటరీ లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, నాయకులు

- కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1150 కోట్ల నిధులను తక్షణమే చెల్లించాలి
- గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులకు వెంటనే పోస్టింగులు ఇవ్వాలి
- కలెక్టర్‌కు విన్నవించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగ నాయకులు, సర్పంచ్‌లు

నరసరావుపేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ముఖ్యంగా మహాత్మాగాంధీ గ్రామీణ పనికి ఆహార పథకం (ఎన్‌ఆర్‌ఇజీఎస్)లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్సార్‌సీపీ పిలుపుమేరకు ఆ పార్టీ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో నెలకొన్న అనేక సమస్యలపై పార్టీకి చెందిన సర్పంచులు, నాయకులతో కలిసి నరసరావుపేటలోని కలెక్టరేట్‌కు వచ్చారు. పీజీఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరేకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పనికి ఆహార పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు డబ్బులు ఇవ్వకుండా దోచుకుంటున్నారని, కూలీలకు ఇచ్చే రూ.300లో సగం తమకు ఇవ్వమని ఫీల్డ్ అసిస్టెంట్లు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఫోన్‌లో ఏవిధంగా బెదిరించారో ఆ వీడియో, ఆడియో పెద్ద ఉదాహరణ అన్నారు. అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1150 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఆ నిధులను పంచాయతీలకు కేటాయించకుండా కూటమి ప్రభుత్వం వివిధ పథకాల కోసం వాడుకుంటుందన్నారు. నిధులు లేక పంచాయతీలలో లైట్లు, శానిటేషన్, తాగునీటి సరఫరా, జీతాలు ఇవ్వలేకపోతున్నారని అన్నారు. సర్పంచులు ఎంపీటీసీలకు, గౌరవవేతనం కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రంలో 80 శాతం పంచాయతీలో వైఎస్సార్ సీపీకి చెందిన సర్పంచ్‌లు ఉన్నారని, పంచాయతీ సెక్రటరీలను అడ్డుపెట్టుకొని టీడీపీ నాయకులు తీర్మానాలు చేయించకుండా, పనులు చేయకుండా ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం రూ.3వేలు గౌరవ పొందుతున్న సర్పంచ్‌లకు తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయకుండా కూటమి అన్యాయం చేసిందన్నారు. గ్రేడ్ వన్ పంచాయతీ సెక్రటరీలు 1350 మందికి ఇంతవరకు పోస్టింగులు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఆలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పడాల చక్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పచ్చవ రవీంద్ర బాబు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి, మండల అధ్యక్షులు కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ముంద్రు హరినారాయణ, అమరావతి మండల సేవాదళ్ అధ్యక్షులు వైఎస్ పాపారావుయాదవ్, పార్టీ నరసరావుపేట మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం కావాలి

180 అర్జీలు స్వీకరించిన జేసీ, అధికారులు



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ గనోరే, అధికారులు

నరసరావుపేట: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ ద్వారా జిల్లా నలుమూలలు నుంచి వచ్చిన అర్జీదారులు నుంచి 180 అర్జీలు స్వీకరించారు. జేసీ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలని అన్నారు.

ఆశా వర్కర్ల నియామకాల్లో పాదర్శకత పాటించాలి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 1294 ఆశా వర్కర్ల పోస్టులు ప్రకటించింది. వీటి నియామకాల్లో రాజకీయ జోక్యం లేకుండా అర్హత కల్గిన వారిని రిజర్వేషన్ ప్రకారం నియమించాలి. సచివాలయాల్లో దరఖాస్తులు ఇవ్వకుండా రాజకీయ నాయకులను కలవాలని చెబుతున్నారు. దీని వలన రాజకీయ నాయకులు చెప్పిన వారికే దక్కే అవకాశం కన్పిస్తుంది. అందువలన పారదర్శకతతో రిజర్వేషన్లు పాటిస్తూ నియామకాలు జరపాలి.

– బీసీ సంక్షేమసంఘ నాయకులు

బాపనయ్యనగర్ వాసులకు పట్టాలు అందజేయాలి

పట్టణంలోని ప్రకాష్‌నగర్ బాపనయ్యనగర్‌లో 30 ఏళ్ల నుంచి పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. పట్టాలు ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవట్లేదు. మున్సిపల్ స్థలం అని అధికారులు చెబుతున్నా ఓ వ్యక్తి కొంత భూమిని ఆక్రమించి చుట్టూ ప్రహరీ కట్టాడు. నివాసం ఉండేవారిని విచారించి అర్హులైన వారికి వెంటనే పట్టాలు అందజేయాలి.

–షేక్ జాన్‌పాల్,
మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు

హామీ మేరకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి. నరసరావుపేట నియోజకవర్గంలో తమకు 3వేలు దరఖాస్తులు రాగా వాటినన్నింటిని సచివాలయాల వారీగా ఇచ్చాం. వాటిని వెంటనే ఆన్‌లైన్ చేయాలి. అందుకు ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలి.

–కాసా రాంబాబు,
సీపీఐ జిల్లా కార్యదర్శి

నష్టపరిహారం సెంటుకు రూ.లక్ష ఇప్పించండి



చిలకలూరిపేట రూరల్ పరిధిలోని గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం తదితర గ్రామాల రైతులకు చెందిన సుమారు 7.15 ఎకరాల భూమి నకరికల్లు–వాడరేవు జాతీయ రహదారికి తీసుకున్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.10లక్షల మాత్రమే నష్టపరిహారం ఇస్తామంది. మార్కెట్ విలువ ఎకరా రూ.97లక్షలుగా ఉంది. కనీసం సెంటుకు రూ.లక్ష మేర నష్టపరిహారం చెల్లిస్తేనే మాకు నష్టం లేకుండా ఉంటుంది. ప్రైవేటు రేటు ప్రకారం తమ భూములు రూ.2 కోట్లు పలుకుతున్నాయి.

–నకరికల్లు–వాడరేవు
జాతీయ రహదారి బాధితులు

జగనన్న కాలనీలో వసతులు కల్పించండి



వినుకొండ రోడ్డు ఎన్‌టీఆర్ కాలనీ (జగనన్న కాలనీ)లో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వర్షం కురిస్తే తిరిగేందుకు అవకాశం లేదు. అందువలన మెయిన్‌రోడ్డు నుంచి కాలనీ వరకు మంజూరైన బీటీ రోడ్డు, అక్కడి నుంచి కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలి. రాత్రి సమయంలో వీధుల్లో తిరగలేకుండా ఉన్నాం. వీధిదీపాలు ఏర్పాటు చేయాలి. తాగేందుకు నీటి వసతి కల్పించండి.

వినుకొండ రోడ్డు
జగనన్న కాలనీ వాసులు

మా ప్లాట్లను ఆక్రమించే ప్రయత్నాలను అడ్డుకోండి



మా గ్రామంలోని వడ్డెర వాసులకు 2005లో అప్పటి సీఎం వైఎస్సార్ హయాంలో ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున 16 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారు. చట్టబద్ధంగా దక్కిన ప్లాట్లను కోటప్పకొండ రోడ్డు పేరిట అక్రమంగా ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారు. మా పట్టాలు గుండా రోడ్డు వేయాలంటూ మా వస్తువులను తీసేయాలని బెదిరిస్తున్నారు. అధికారులకు చెప్పినా న్యాయం జరగలేదు. మీరైనా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండి.

– ఇక్కుర్రు గ్రామ వడియరాజులు

కేంద్ర జల శక్తి బృందం పర్యటన

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్) : కేంద్ర జల శక్తి శాఖ ద్వారా గుంటూరు జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు కేంద్ర జల శక్తి శాఖ అధికారులు కిరణ్‌కుమార్ కర్లపు, రేష్మ పిళ్లైలతో కూడిన అధికారుల బృందం సోమవారం జిల్లాలో పర్యటించింది. ముందుగా జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. జల్‌జీవన్ మిషన్, నీటిలభ్యత, అమృత్ 2.0, చిన్న నీటిపారుదల పథకాలు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపడుతున్న పథకాల పురోగతిని సమీక్షించారు. అనంతరం గుంటూరులో అమృత్ పథకం ద్వారా చేపడుతున్న పనులను పరిశీలించారు. డ్వామా పీడీ శంకర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, భూగర్భనీటి పారుదల, వ్యవసాయ, ఉద్యాన, ఫారెస్ట్, ఇరిగేషన్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మూడు దేవస్థానాల హుండీల ఆదాయం రూ.10.78 లక్షలు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : గుంటూరు నగరంలోని ఆంజనేయస్వామి దేవస్థానం, జగన్నాథ స్వామి దేవస్థానం (కొత్తపేట), వేంకటేశ్వరస్వామి దేవస్థానం(లాలాపేట)ల హుండీలను సోమవారం లెక్కించారు. మూడు ఆలయాలకు మూడు నెలలకు గాను రూ.10,78,209లు ఆదాయం వచ్చింది. మూడు దేవస్థానాల ఈవో టి.సుభద్ర, తెనాలి వైకుంఠపురం వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో వి.అనుపమ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది.

నేషనల్ 'డాక్టర్స్ డే' Happy Doctors Day శుభాకాంక్షలు... Special Feature













ఆధునిక వైద్యానికి తలమానికంగా నరసరావుపేట

నరసరావుపేట: జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆధునిక వైద్యానికి తలమానికంగా నిలుస్తుంది. ఒక వైపు ప్రభుత్వ హాస్పిటల్‌తో పాటు ప్రైవేటు హాస్పిటళ్లు ద్వారా పేద, మధ్య తరగతి, ధనిక వర్గాల వారికి అత్యాధునిక సౌకర్యాలతో వైద్యసేవలు అందజేస్తున్నారు. అత్యాధునిక పరికరాలతో అన్ని రకాల వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆ సౌకర్యాల వివరాలు ఆయా వైద్యుల మాటలలో...

వంద శాతం ఆరోగ్యమే లక్ష్యం



గత 19ఏళ్లుగా మా వద్దకు వచ్చే రోగులకు వందకు వందశాతం ఆరోగ్యవంతులను చేయటమే లక్ష్యంగా మా హాస్పిటల్ పనిచేస్తుంది. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని అనేక గ్రామాల్లో ఉచిత ఆరోగ్యశిబిరాలు నిర్వహించి వేలాది మందికి వైద్యసేవలు అందజేసి ఉచితంగా మందులు పంపిణీ చేశాం. అన్నిరకాల వ్యాధులకు అధునాతన మల్టీ స్పెషాల్టీ వైద్యసేవలు అందజేస్తున్నాం. ఆరోగ్య శ్రీ ద్వారా అర్హులైన వారికి ఉచిత వైద్యసేవలు, ఆపరేషన్లు చేస్తున్నాం. అన్ని ప్రముఖ బీమా కంపెనీల ద్వారా క్యాష్‌లెస్ వైద్యసేవలు లభించేందుకు హాస్పిటల్‌లో ఏర్పాట్లు చేశాం.

–డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు, ఎండీ, అనస్తీషియా, ఇంటెన్సీవిస్ట్, మదర్ థెరిసా మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్, నరసరావుపేట

నిష్ణాతులైన డాక్టర్లతో ఆధునిక వైద్యం మా సొంతం



నిష్ణాతులైన ఆరుగురు వైద్యులతో పట్టణంలోని అరండల్‌పేటలో మాక్స్‌కేర్ సాయి తిరుమల హాస్పిటల్ నిర్వహిస్తున్నాం. న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, అనస్తీషియా విభాగాల్లో పల్నాడు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాలకు చెందిన అనేక వేలమంది రోగులకు నిత్యం వైద్యసేవలు అందజేస్తున్నాం. నేటి ఆధునిక ఆహారపు అలవాట్లు, రోజువారీ ఒత్తిళ్లతో అనేక రోగాలకు ప్రజలు గురవుతున్నారు. సరైన వ్యాయామం లేకపోవటం కూడా ఒక కారణం. ఏ కారణంతోనైనా రోగాలకు గురైతే మా వైద్యశాలలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్‌ల ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయటం జరుగుతుంది. అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్‌ల ద్వారా క్యాష్‌లెస్ వైద్యసేవలు అందజేస్తున్నాం.

– డాక్టర్ మన్నే గౌతమ్, ఎండీ, డీఎం, గ్యాస్ట్రో మాక్స్‌కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్, నరసరావుపేట

అత్యాధునిక ఎముకలు, కీళ్ల వైద్యం



గత 30 ఏళ్లుగా పట్టణంలో ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులుగా ఎంతోమందికి వైద్యసేవలు అందజేశాం. పల్నాడుతో పాటు ప్రకాశం జిల్లా యర్రగుంటపాడు, మార్కాపురం, కనిగిరి, మార్టూరు ప్రాంతాల నుంచి వైద్య సేవల కోసం రోగుల వస్తుంటారు. పోలియో, నరాలకు ఆధునిక చికిత్స, జాయింట్ రీప్లేస్‌మెంట్, ఇలిజరోవ్ టెక్నిక్ ఆపరేషన్ చికిత్స చేస్తున్నాం. ఆధునాతమైన లామినార్, ఎయిర్‌ఫ్లో థియేటర్ సౌకర్యం మా వైద్యశాల సొంతం. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల హెల్త్‌కార్డుల ద్వారా చికిత్స లభిస్తుంది. డాక్టర్ చదలవాడ ఆదిత్య కన్సల్టెంట్ స్పైన్ సర్జన్‌గా వైద్యసేవలు అందజేస్తున్నా.

– డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎమ్మెల్యే, నరసరావుపేట, ఎముకలు,కీళ్ల వైద్య నిపుణులు, అమూల్య నర్సింగ్ హోమ్, గుంటూరురోడ్డు, నరసరావుపేట

అన్ని ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్‌ల ద్వారా వైద్యసేవలు



ఒక డాక్టర్‌కు అధికార పగ్గాలు వస్తే ఎటువంటి ఆరోగ్యకరమైన మార్పులు వస్తాయో నిరూపించిన డాక్టర్ బీసీ రాయ్‌ని స్మరించుకుంటా డాక్టర్ దత్తు శకుంతల హాస్పిటల్ తరపున అనేక ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. మా హాస్పిటల్‌లో అన్ని ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్‌ల ద్వారా వైద్యసేవలు అందజేస్తున్నాం. జిల్లాలో అత్యాధునిక పరికరాల సౌకర్యంతో అన్ని రకాల ఎండోస్కోపీ ప్రొసీజర్స్ చేస్తున్నాం. ఎన్‌టీఆర్ వైద్యసేవ కింద కూడా చికిత్స అందజేస్తున్నాం.

– డాక్టర్ ఐలా శ్రీనివాస్, జనరల్, జీర్ణకోశ, లివర్ వైద్యులు

హెల్త్ స్కీములతో ఉచిత ఆపరేషన్లు



అనుభవం కలిగిన డాక్టర్లతో పల్నాడు ప్రాంత ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో వైద్యసేవలు అందజేస్తున్నాం. జనరల్ అండ్ క్రిటికల్‌కేర్, మధుమేహం, థైరాయిడ్, ఐసీయూ, చిన్నపిల్లల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీములతో అన్నిరకాల ఆపరేషన్లు ఉచితంగా చేస్తాం. జనరల్, లాప్రోస్కోపిక్ సర్జరీ విభాగం కూడా మా వైద్యశాలలో ఉంది.

– డాక్టర్ గద్దం శ్రీకాంతరెడ్డి, శ్రీకేర్ హాస్పిటల్, వినుకొండరోడ్డు, నరసరావుపేట

జీర్ణకోశ వ్యాధులకు సమర్థంగా ఆధునిక వైద్యం



మా అశ్వార్ హాస్పిటల్‌లో జీర్ణకోశ వ్యాధులు, లివర్, గాల్‌బ్లాడర్, ప్రాంకియాటిస్‌లకు వైద్యసేవలు సమర్థంగా నిర్వహిస్తున్నాం. ఎండోస్కోపీ, కోలెనోస్కోపీ, ఈఆర్‌పీసీ, బ్యాండింగ్, హిమోక్లిష్ సేవలు అందుబాటులో ఉన్నాయి. నాణేలు, పిన్నులు వంటి వాటితోపాటు చేపముళ్లు, ఎముకలు అన్నవాహికలో అడ్డుపడితే వాటిని తీసేందుకు ఆధునిక వైద్య పరికరాలు మా హాస్పిటల్‌లో ప్రత్యేకం.

–డాక్టర్ యండమూరి నిఖిలేష్, అశ్వార్ హాస్పిటల్, పల్నాడు రోడ్డు, నరసరావుపేట

ఆధునిక దంత వైద్యం



ఏపీలోనే కాకుండా తెలంగాణ లో సైతం ప్రపంచ స్థాయి సాంకేతిక పరికరాలతో నొప్పిలేని ఆధునిక దంత వైద్యం మా వైద్యశాల ప్రత్యేకత. రెండు రాష్ట్రాల్లో 21కు పైగా బ్రాంచీలలో అతి తక్కువ ఖర్చుతో ఆధునిక పద్ధతులలో ఇంప్లాంట్స్ అమర్చటం సిరి డెంటల్‌కు సొంతం.

–డాక్టర్ అనీల, సిరి డెంటల్, పల్నాడు రోడ్డు, నరసరావుపేట

ఆర్థోస్కోపీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సేవలు అందజేస్తున్నాం



మా లిఖిత సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌లో ఆర్థోస్కోపీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ, వెన్నెముక, ఖలిజారోవ్ శస్త్ర చికిత్సలు లభిస్తాయి. అలాగే గైనకాలజీ విభాగంలో సాధారణ, ఆపరేషన్ డెలివరీ, సంతానోత్పత్తి సేవలు, ఇఎన్‌టీ, ఎనస్తీషియా, చర్మానికి సంబంధించిన చికిత్స, జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, జనరల్, లాప్రోస్కోపిక్ సర్జరీ, పీడియాట్రిక్స్, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ వంటి సేవలు అందజేస్తున్నాం.

–డాక్టర్ రామిరెడ్డి వినోద్ కుమార్, ఎముకలు, కీళ్ల, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్

సుప్రీం ఆదేశాలను అమలుచేయాలి

తెనాలి: పట్టణానికి చెందిన గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గాంధీ నాగరాజన్ సోమవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. గాంధీ వస్త్రధారణతో కళ్లకు గంతలు కట్టుకుని, పోలీస్ సంస్కరణలపై సుప్రీం తీర్పుకు సంబంధించిన అంశాలను ప్రచారం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. పోలీసు సంస్కరణలపై ఐపీఎస్ అధికారి ప్రకాష్ సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు పోలీస్ వ్యవస్థలో స్వయం ప్రతిపత్తి, జవాబుదారీతనం పెంచటానికి జారీ చేసిన ఏడు ముఖ్యమైన ఆదేశాలను గాంధీ నాగరాజన్ ప్రస్తావించారు. పోలీస్ విధులను రాజకీయ జోక్యం నుంచి రక్షించడానికి, పోలీసులకు మార్గదర్శకత్వం వహించడానికి రాష్ట్ర భద్రతా కమిషన్ ఏర్పాటు ఆయన కోరారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



పోటీల్లో గెలుపొందిన గుంటూరు క్రీడాకారులు

లక్ష్మీపురం: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం 6వ రాష్ట్రస్థాయి అండర్ 10,12 విభాగాల్లో ఫెన్సింగ్ పోటీలు జరిగాయి. జిల్లా బాలబాలికలు 4వ స్థానం సాధించారని జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. అశోక్‌బాబు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు జులై 5 నుంచి 7వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాసిక్ జరిగే జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. బాలికల 11-12 విభాగంలో డి.జోష్ని, బి.శ్రీలక్ష్మి, యు.శ్వేత, ఫాఈల్‌లో ఎం.శ్లోక, ఆర్షియా హస్నా, సేబార్‌లో జి.హన్సిత, నాగశ్రీ ఎంపికైనట్లు తెలియజేశారు.

అండర్- 12 విభాగం సేబార్‌లో ఎం.చైతన్య సాయి, జె.పృథ్వి, వినయ్, బాలికల అండర్- 10 ఇప్పిలో బి.దీక్షిత, రాథోడ్, జి.తన్మయిశ్రీ , ఎం.స్నేహశ్రీ, సేబార్‌లో సి.అరోహి, అండర్- 10 కేటగిరి బాలురు ఫాఈల్‌లో పి.రిశాంక్ శర్వాన్, పి.రిత్విక్ ఎంపికైనట్లు అశోక్‌బాబు వెల్లడించారు.









జాతీయ పురస్కారాలు ప్రదానం




పురస్కారం అందుకుంటున్న బెజగం రవికుమార్, సరికొండ రమాదేవి

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన ఇరువురికి జాతీయ పురస్కారాలు ప్రదానం చేశారు. శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం, ఎంవీఆర్ కల్చరల్ అకాడమీ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాల్లో ప్రావీణ్యం గడించిన వారికి జాతీయ సేవా పురస్కారాలను ఈ నెల 29న ప్రదానం చేశారు. దీనిలో భాగంగా సత్తెనపల్లికి చెందిన పౌరాణిక రంగస్థల కళాకారుడు బెజగం రవికుమార్‌కి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు నట కళారత్న జాతీయ పురస్కారం అందించారు. అలాగే సాహిత్య రంగంలో చేస్తున్న సేవలను, సామాజిక సేవలను గుర్తించి రచయిత్రి డాక్టర్ సరికొండ రమాదేవికి శ్రీ నందమూరి తారకరామారావు జాతీయ సాహిత్య సేవా రత్న అవార్డు, లిటిల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందించారు. ఈ సందర్భంగా ఇరువురిని ఘనంగా సన్మానించారు. వారికి పట్టణానికి చెందిన పలువురు కళాకారులు, సాహితీ ప్రియులు సోమవారం అభినందనలు తెలిపారు.

ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు పేరిట మోసం

- గురజాలకు చెందిన ముగ్గురు నుంచి రూ.6లక్షలు వసూలు
- జిల్లా ఎస్పీకి గురజాల యువకులు ఫిర్యాదు
- ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నరసరావుపేట రూరల్: ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని విజయవాడకు చెందిన కన్సల్టెన్సీ తమ డబ్బులు తీసుకొని మోసం చేసినట్టు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావుకు గురజాలకు చెందిన ముగ్గురు ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన బ్రాడ్ టూ అబ్రాడ్ కంపెనీ షేక్ అజారుద్దీన్, షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ నాగూల్ మీరాల నుంచి రూ.6 లక్షలు తీసుకుంది. ఉద్యోగాలు ఇప్పించక పోగా, డబ్బులు కూడా ఇవ్వకపోవడంతో బాధితులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిల్లా



ఎస్పీ కె.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తున్న బాధితురాలు

ఎస్పీకి ప్రజల నుంచి 88 అర్జీలు వచ్చాయి.

ఆస్తి కోసం కుమారుడి వేధింపులు

ఆస్తి కోసం కన్న కొడుకే వేధిస్తున్నాడని చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన చందనాల నాగపుష్పావతి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారని చెప్పారు. వీరికి రెండు ఎకరాలు చొప్పున పొలం రాసిచ్చామని తెలిపారు. తన పేరు మీద ఉన్న 8.60 ఎకరాలు, ఇల్లు కూడా రిజిస్టర్ చేయాలని కుమారుడు వెంకటరామన్ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వాపోయారు.

ఉద్యోగం ఇప్పిస్తానని దగా

ఎమ్మెల్యే పీఏ తనకు బాగా తెలుసు అని, ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి మోసం చేసినట్లు బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన దేశ కృష్ణవేణి ఎస్పీకి ఫిర్యాదు చేసింది. బీఎస్సీ పూర్తి చేసిన తనకు ఉద్యోగం ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన మెరుగు ఏడుకొండలు రూ.25 వేలు తీసుకొన్నారని, మోసం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

భర్త పట్టించుకోవడం లేదు

తన భర్త కుంపటి సైదులు దుర్గి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారని, ఎనిమిది సంవత్సరాల క్రితం తమ వివాహం కాగా కుమార్తె కూడా ఉందన్నారు. ఐదు సంవత్సరాలుగా తనను, బిడ్డను పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రుల వద్దే ఉంటున్నట్లు వాపోయారు. తనకు న్యాయం చేయాలని దుర్గికి చెందిన మహిళ ఎస్పీని వేడుకున్నారు.

వైద్యం వికటించి ఐదేళ్ల బాలిక మృతి

నరసరావుపేట టౌన్: ఓ ఆర్‌ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం వికటించి ఐదేళ్ల బాలిక మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. పెద్ద చెరువు మసీదు వీధిలో నివాసం ఉంటున్న ఐదేళ్ల బాలిక ఆయేషా గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. ఆమెను కుటుంబ సభ్యులు సమీపంలోని ఆర్‌ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వహించి మందులు రాసిచ్చాడు. సోమవారం మధ్యాహ్నం జ్వరం తగ్గకపోవడంతో తిరిగి తీసుకెళ్లారు. పరీక్షించి ఇంజక్షన్ చేశాడు. వాంతులు చేసుకొని పరిస్థితి విషమంగా మారడంతో సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు బాలికను తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బాలిక మృతికి ఆర్‌ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యమే కారణం అంటూ మృతురాలి బంధువులు



బాలిక మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

క్లినిక్ వద్ద ఆందోళన నిర్వహించారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చించారు. జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కాపరు తీగల దొంగలు అరెస్ట్

మాచర్ల రూరల్: ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ తీగలు దొంగిలిస్తున్న వారిని అరెస్ట్ చేసినట్లు గురజాల డీఎస్పీ బి.జగదీష్ తెలిపారు. సోమవారం రూరల్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివారం మధ్యాహ్నం వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి, సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు శిరిగిరిపాడు ఫారెస్టు చెక్‌పోస్టు వద్దకు వెళ్లినట్లు తెలిపారు. దొంగలు పారిపోతుండగా పట్టుకొని విచారించటంతో వారు పలు గ్రామాలలో దొంగిలించిన కాపర్ వైర్‌ను విక్రయించినట్లు తేలింది. వీరంతా ఒంగోలుకు చెందిన మొగిలి నాగరాజు, గడ్డం బయన్న, ప్రతాప్ లక్ష్మి, దారల భవాని, దేవర అంజమ్మగా గుర్తించినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.50 వేల విలువైన కేబుల్ వైరు, సుమారు రూ.2.5 లక్షల విలువైన 308 కిలోల కాపర్‌ను రికవరీ చేశామన్నారు. పదికేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. వెల్దుర్తిలో 13, మాచర్ల టౌన్ 1, రూరల్ 7, దుర్గి 17, కారంపూడిలో 4, విజయపురిసౌత్ 15, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు 7, యర్రగొండపాలెం 3 పోలీసు స్టేషన్‌ల పరిధిలో వీరు ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించినట్లు కేసులున్నాయన్నారు. వీరి వద్ద కొనుగోలు చేసిన వారిపైనా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్

అర్బన్ సీఐ ప్రభాకర్‌రావు, రూరల్ సీఐ నఫీజ్ బాషా, ఎస్ఐలు సమందర్ వలి, అశోక్, సిబ్బంది దేవర నాయక్, విజయ్, వెంకట నాయక్ తదితరులున్నారు.

విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీస్

యద్దనపూడి: ఉప్పరపాలెం గ్రామానికి చెందిన విద్యార్థుల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ సర్వీసును సోమవారం అధికారులు ప్రారంభించారు. మండలంలోని ఉప్పరపాలెం నుండి లింగారావుపాలెం జెడ్పీ హైస్కూల్‌కు వయా వంకాయలపాడు, ఎడ్లపాడు, మైదవోలు మీదుగా నడిచే ఈ బస్సు ఏర్పాటు పట్ల ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కేవీ రామిరెడ్డి, ఆర్టీసీ ప్రతినిధి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రత్యేక సర్వీసు ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు సహకారం అందిచారన్నారు.

కార్యక్రమంలో లింగారావుపాలెం ఎంపీటీసీ సభ్యులు తోకల వీరరాఘవయ్య, ఎస్‌ఎం కమిటీ అధ్యక్షులు షేక్ జాన్‌వలి, గ్రామపెద్దలు సంబూరు శివరామకృష్ణయ్య, రమేష్, తోకల సత్యనారాయణ, గుంటుపల్లి రమణయ్య, తోకల రాజేష్, ఆలోకం వీరనారాయణ, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, టి. విజయశామ్యూల్ ఉన్నారు.



ప్రారంభ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, స్థానికులు



క్లిష్టమైన కేసులను విజయవంతంగా పరిష్కరిస్తాం

–డాక్టర్ సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, న్యూరాలజిస్టు, కిమ్స్‌శేఖర హాస్పిటల్



మా హాస్పిటల్ ద్వారా అత్యంత క్లిష్టమైన కేసులను సైతం అవలీలగా వైద్యసేవలు అందజేస్తాం. ఇటీవలనే 76ఏళ్ల వృద్ధునికి పరీక్షలు నిర్వహించి మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే కరోటిడ్ ధమనుల్లో పేరుకుపోయిన క్రొవ్వు, కొలెస్ట్రాల్‌ను గుర్తించి వైద్యంచేసి కాపాడాం. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలను పనితీరు అంచనా వేసి తెలుసుకొని మంచి వైద్యం అందజేస్తాం.

3డీ లాప్రోస్కోపిక్ పద్ధతిలో సర్జరీలు

–డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, మాతాశ్రీ హాస్పిటల్, వినుకొండరోడ్డు, నరసరావుపేట



మా మాతాశ్రీ హాస్పిటల్ ద్వారా అత్యాధునిక 3డీ ల్యాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా సర్జరీలు చేస్తున్నాం. దీని ద్వారా అత్యంత ఖచ్చితత్వం పెరిగి త్వరగా రికవరీ కావటం జరుగుతుంది. కుట్లు, కోత ఉండవు, అతి తక్కువ నొప్పి మాత్రమే ఉంటుంది. త్వరగా హాస్పిటల్ నుంచి డిశ్చార్జి కావటం లాంటి అవకాశాన్ని పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల ప్రజలు వినియోగించుకోవాలని మా మనవి.

గుండె జబ్బులు పెరుగుతున్నాయి

–డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, కార్డియాలజిస్టు, మహాత్మాగాంధీ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్, నరసరావుపేట



అన్నీ వయస్సుల వారిలో పెరుగుతున్న గుండె జబ్బులు ఆందోళన కలిగిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం అవగాహన లేకపోవటమే. అందరూ తరచుగా మధుమేహం, బీపీ, రక్తంలో చెడు కొవ్వు స్థాయిల పరీక్షలు చేయించుకోవాలి. 20ఏళ్ల నుంచే రెండేళ్లకు ఒకసారి, 40ఏళ్లు పైబడిన వారు ఆర్నెల్లుకోసారి ఈసీజీ, మధుమేహం, బీపీ పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి. పక్షవాతం వస్తే వెంటనే స్పందించాలి. దీని వలన వచ్చే వైకల్యం తప్పించవచ్చు.

సమ్మెను జయప్రదం చేయండి

సత్తెనపల్లి: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ద్రోహం చేసిందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో సోమవారం జరిగిన అంగన్‌వాడీ వర్కర్స్ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు రకాల లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం హయాంలో అంగన్‌వాడీలు 42 రోజులు సమ్మె చేసి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంతో కొన్ని డిమాండ్లు సాధించి ఒప్పందం చేసుకున్నారని గుర్తు చేశారు. సమ్మె కాలపు ఒప్పందం ప్రకారం ప్రస్తుత కూటమి ప్రభుత్వం జీవో తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్.కె. సుజాత, సీఐటీయూ సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు ఎస్.అహల్య, సెక్టార్ లీడర్లు అంజనీ, జ్యోతి, ప్రభావతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

క్రోసూరు: ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తే వ్యతిరేకించాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.రవిబాబు అన్నారు. సీపీఎం క్రోసూరు, అచ్చంపేట ప్రాంత కమిటీ సమావేశం సోమవారం రావెళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన క్రోసూరు ఆమంచి భవన్లో జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం బాగున్న కరెంటు మీటర్ తొలగించి అదానీ కంపెనీ స్మార్ట్ మీటర్ బిగించడానికి సిబ్బంది వస్తారని, వారిని అడ్డుకోవాలని ప్రజలను కోరారు. ఈ మీటర్‌కు ముందే రీచార్జి చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. చేసుకోకపోతే కరెంట్ సరఫరా ఆగిపోతుందని తెలిపారు. రాత్రి 6 నుంచి 10 గంటల వరకు అధిక ధరలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. విద్యుత్తు రంగం మొత్తం అదానీ కంపెనీ చేతుల్లోకి వెళుతుందని, అడ్డగోలుగా దోచుకునే అవకాశం ఉందని ఆరోపించారు.



కరపత్రాలను ఆవిష్కరించిన సీపీఎం నాయకులు

ఇలాంటి విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని, పోరాటాలలో కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, మండల నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, చిలక యేసయ్య, గంజిమాల ఎలిశమ్మ, ముత్యాల పౌలు, గర్నెపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్‌లకు పలు సేవా పురస్కారాలు



అవార్డులు అందుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం సభ్యులు

చిలకలూరిపేట: రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురంలకు పలు సేవా పురస్కారాలు లభించాయి. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన రోటరీ సంస్థ అవార్డుల కార్యక్రమంలో క్లబ్ సభ్యులకు ఈ అవార్డులు అందజేశారు. తోపుడు బండ్ల పంపిణీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ, పేద మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేటకు 15 అవార్డులు, రోటరీ క్లబ్ పండరీపురంకు 8 సేవా పురస్కారాలతో పాటు 10 ప్రోత్సాహక సర్టిఫికెట్లు లభించాయి. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షుడు ఆళ్ల వేమనరెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం అధ్యక్షుడు వారణాసి శరత్‌కుమార్, ఆయా క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ గవర్నర్‌గా రాఘవయ్య

రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురంకు చెందిన పోలిశెట్టి రాఘవయ్య 2025–26 సంవత్సరానికి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సబ్సిడీపై సాగు పరికరాలు పంపిణీ

ముప్పాళ్ళ: రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం వీటిని పంపిణీ చేశారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. సబ్సిడీ డ్రోన్‌కు ఇరుకుపాలెం గ్రామానికి చెందిన చంద్రబోస్, బొల్లవరం గ్రామానికి చెందిన సిద్ధివిఘ్నేశ్వర గ్రూప్‌లు ఎంపికైనట్లు చెప్పారు. వారికి డ్రోన్లు అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ గోగినేని కోటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి శ్రీధరరెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. దాదాపు రూ.2 కోట్లతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపు అప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

రక్త హీనత తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలి



చిలకలూరిపేట: రక్త హీనత తలెత్తకుండా యువతులు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక కేజే హాస్పటల్‌లో ఎనీమియా (రక్తహీనత), న్యూట్రిషన్ పరీక్షల ఉచిత వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం, క్రమం తప్పని రక్త పరీక్షలతో ఎనీమియాను గుర్తించి నివారించవచ్చని తెలిపారు. జంక్ ఫుడ్ వలన జరిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కె.విజయలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

యువత నైపుణ్యాలను పెంచుకోవాలి



చిలకలూరిపేట: యువత నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మోడరన్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జాబ్‌మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ తమ్మాజీరావు మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో మొత్తం 10 కంపెనీలు రాగా 180 మంది నిరుద్యోగులు హాజరయ్యారని అందులో 72 మందిని ఉద్యోగ అవకాశాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫైళ్లు పంపిణీ



నాదెండ్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఫలితాలతో విద్యార్థులు సత్తా చాటటం అభినందనీయమని విద్యాదాత, గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి చెప్పారు. చిరుమామిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సర్టిఫికెట్లు భద్రపరచుకునే ఫైళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా పదోతరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోనే పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 22 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఉపాధ్యాయుల అంకిత భావం, విద్యార్థుల క్రమశిక్షణతో మంచి ఫలితాలు సాధిస్తుండటం అభినందనీయమని, భవిష్యత్‌లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటయ్య సేవలు విశిష్టమైనవి

కమ్యూనిటీ హెల్త్ అధికారి పదవీ విరమణ వీడ్కోల సభ



వెంకటయ్యను సత్కరిస్తున్న వైద్యాధికారి

శావల్యాపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.వెంకటయ్య సేవలు అభినందనీయమని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాణ్యం రాధాకృష్ణన్ అన్నారు. సోమవారం పదవీ విరమణ చేస్తున్న వెంకటయ్యకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య రంగంలో 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన వెంకటయ్య సేవలు అభినందనీయమన్నారు. అనంతరం పూలదండలు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూడీసీ బోడ్డుపల్లి అయ్యన్న, సూపర్‌వైజర్లు అలవలపూడి ఏడుకొండలు, ఉమాదేవి, స్టాఫ్ నర్సులు బాలిబోయిన లక్ష్మీప్రసన్న, ధనలక్ష్మి, ప్రమీల, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు నిర్వహించాలి

- వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు
- మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహణ



మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు

చిలకలూరిపేట: వివక్ష లేకుండా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు నిర్వహించాలని వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు కోరారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో సోమవారం నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఎజెండాలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులపై చర్చ రాగా, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో మాత్రమే కాకుండా వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో కూడా అభివృద్ధి పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సిల్ట్ తొలగింపు విషయంలో మాట్లాడుతూ పట్టణ పరిధిలో భారీగా మురుగు కాల్వల్లో సిల్ట్ తొలగించామంటున్నారు... తొలగిస్తే మురుగు సమస్య ఎందుకు తలెత్తుతున్నది? సరిగ్గా తొలగించలేదా అని ప్రశ్నించారు. పట్టణ పరిధిలో వెలువడే మురుగునీరు గణపవరం వద్ద కుప్పగంజి వాగులోకి సరిగా ప్రవహించే పరిస్థితి లేక పంట పొలాల్లో మురుగునీరు నిల్వ ఉండి రైతులు పొలాల్లోకి వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం తెలిపారు. తిరిగి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశ్వనాథ సెంటర్‌లో భారీ వృక్షాన్ని గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన విషయమై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో ఇదే విషయం ఎత్తినప్పుడు పోలీసు కేసు పెడతామని, సంబంధిత వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

ఈ చెట్టు నరికివేత విషయంలో మున్సిపాలిటీ హస్తం ఉందని ప్రజలు అనుకుంటున్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రశ్నకు అధికారుల నుంచి ఎలాంటి సమాధానం లభించకపోవడం విశేషం. ఇదే విషయాన్ని 27వ వార్డు కౌన్సిలర్ అన్నపరెడ్డి శ్రీలక్ష్మి కూడా ప్రశ్నించారు. అమృత్ పథకం ఎప్పటికి పూర్తి అవుతుంది, ఈ పథకం కింద పైపులైన్లు ఏర్పాటు చేసిన సందర్భంగా ఏర్పడిన గోతులు ఇంకా చాలా చోట్ల పూడ్చాల్సి ఉందని సభ్యులు ప్రశ్నించారు. దీనికి మున్సిపల్ డీఈఈ అబ్దుల్ రహీం మాట్లాడుతూ అమృత్ పథకం పనులు పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు నిర్వహిస్తున్నారని, సీసీ ప్లాచ్‌వర్కులు వారే నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. చెత్త తొలగించేందుకు అద్దె ట్రాక్టర్లు ఎందుకు ఉపయోగిస్తున్నారు, మున్సిపల్ ట్రాక్టర్లు ఏమయ్యాయంటూ పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ప్రశ్నించారు. మున్సిపల్ ట్రాక్టర్లు రిపేర్లకు వచ్చిన క్రమంలో అద్దె ట్రాక్టర్లు ఉపయోగిస్తున్నామని డీఈఈ తెలిపారు. 12వ వార్డు కౌన్సిలర్ యడ్ల ఇందిరా మాట్లాడుతూ తన వార్డు పరిధిలోని తూర్పుమాలపల్లెలో ఒక్క అభివృద్ధి పని నిర్వహించిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు వార్డు వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ తూర్పు మాలపల్లెలో అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించాలని మున్సిపల్ ఏఈని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు, పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు.

పాఠశాలకు పూర్వవైభవం తెస్తాం

యడ్లపాడు లూథరన్ హైస్కూల్ పూర్వవిద్యార్థులు



సమావేశంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు

యడ్లపాడు: వందలాది మంది విద్యార్థులతో కళకళలాడుతూ దర్శనమిచ్చే యడ్లపాడు లూథరన్ హైస్కూల్ ఖాళీ తరగతి గదులతో వెలవెలబోతోందని పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక పూర్వ విద్యార్థుల సంఘం, గ్రామపెద్దలు లూథరన్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఏఈఎల్‌సీ ప్రతినిధుల మాటల్ని నమ్మి, భావితరాల విద్యా భవితను దృష్టిలో ఉంచుకుని యడ్లపాడు కమిటీ హైస్కూల్ నిర్వహణ బాధ్యతల్ని మాత్రమే వారికి అప్పగించినట్లు తెలిపారు. ఏఈఎల్‌సీ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. గత 20 ఏళ్లుగా లూథరన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ నియామకాలు చేయకుండా, కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహించడం వల్లనే పాఠశాల భవనం పూర్తి శిథిలావస్థకు చేరిందని ఆరోపించారు. చివరకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. మండల కేంద్రంగానూ, పారిశ్రామిక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న యడ్లపాడు నుండి మెరుగైన ఆధునిక విద్యా వసతులు వెతుక్కుంటూ విభిన్న సామాజిక శ్రేణుల కుటుంబాల నుంచి విద్యార్థులు ఇతర గ్రామాలలోని పాఠశాలలకు వలస వెళ్లడం బాధాకరమన్నారు. ఈనేపథ్యంలో 15 ఏళ్ల క్రితమే పాఠశాల పూర్వవిద్యార్థులు సంఘటితమై దాని పూర్వవైభవానికై నడుం బిగించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే దాతల సహకారంతో రూ.40 లక్షలు సమీకరించి తరగతి, కార్యాలయ గదులపై స్లాబుల పునరుద్ధరణ పనులు, మౌళిక సదుపాయాలు, అలాగే హైవే నుంచి పాఠశాల వరకు ఉన్న ప్రధాన మార్గాన్ని ప్రభుత్వ నిధులచే సిమెంట్ రోడ్డుగా మార్చిన విషయాలను గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభ్యున్నతి కోసం గ్రామానికి చెందిన నాటి పెద్దల నిర్మించిన హైస్కూల్ గ్రామ ఉమ్మడి ఆస్తి అని, దీనిని ఎటువంటి ప్రేవేటు వ్యక్తుల ఆక్రమణకు గురికానివ్వమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, హైస్కూల్ నిర్మించిన దాతల వారసులు, గ్రామపెద్దలు ముత్తవరపు రామారావు, నూతలపాటి కాళిదాసు, పోపూరి వెంకటరత్తయ్య, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, బెజ్జం రాజశేఖర్, పి సునీల్, కాసు రామస్వామిరెడ్డి, చాగంటి చెంచారెడ్డి, నంబూరు శివరామకృష్ణ, జరుగుల అంజేశ్వరరావు, పోపూరి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టును బెదిరించిన టీడీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీకు ఏపీయూడబ్ల్యూజె నాయకుల వినతి

నరసరావుపేట రూరల్: ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ విద్యాధరణి మురళీపై బెదిరింపులకు దిగిన మాచర్ల టీడీపీ నాయకుడు దుగ్గెంపూడి శశిభూషణ్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజె నాయకులు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావును కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏపీయూడబ్ల్యూజె నాయకులు ఎస్పీ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. గత 25 సంవత్సరాలుగా ఆంధ్రప్రభ దినపత్రికలో రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మాచర్లలోని కోడెల శివప్రసాదరావు కాలనీలోని సమస్యలపై ఈనెల 24వ తేదీన కథనాన్ని పత్రికలో ప్రచురించడం జరిగిందన్నారు. దీనిపై స్థానిక టీడీపీ నాయకుడు అదే రోజు రాత్రి 10.30 గంటల సమయంలో ఫోన్ చేసి సమస్యలపై వార్తలు రాస్తే అంతుచూస్తామని బెదిరించినట్టు తెలిపారు. దీంతో పాటు అసభ్యపదజాలంతో దూషించినట్టు వినతిపత్రంలో పేర్కొన్నారు. నేర స్వభావం కలిగినన శశిభూషణ్ రెడ్డి ఏడాది కాలంగా పలువురు వ్యాపారులపై దౌర్జన్యాలకు పాల్పడినట్టు వివరించారు. ఈ ఘటనపై మాచర్ల పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. శశిభూషణ్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకొని రిపోర్టర్ మురళీకి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మురళీతో పాటు సంఘం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, నాగరాజు, బుచ్చిబాబు పాల్గొన్నారు.

ఏపీవో రామారావు సేవలు అభినందనీయం

జిల్లా డ్వామా పీడీ సిద్దా లింగమూర్తి



రామారావును దంపతులను సత్కరిస్తున్న రామలింగమూర్తి

శావల్యాపురం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 21 సంవత్సరాల పాటు మెరుగైన సేవలు పారదర్శకంగా అందించి అందరి మన్ననలు పొందటం అభినందనీయమని జిల్లా డ్వామా పీడీ సిద్దా లింగమూర్తి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పథకం విభాగంలో ఏపీవో కటారపు రామారావు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ సిద్దా రామలింగమూర్తి మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందుతారన్నారు. ఉపాధి పథకంలో తన వృత్తినే దైవంగా భావించి తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం పలువురికి ఆదర్శమన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన ఏపీవో కటారపు రామారావు దంపతులను పూల మాలలు దుశ్శావాలు మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఏపీవోలు కె.నాగేశ్వరరావు, ఆంజనేయ రాజు, పుష్పారాజ్, లక్ష్మణరావు, మండల క్షేత్ర సహాయకుల సంఘం అధ్యక్షులు అన్నవరపు వెంకటేశ్వరరావు, చెరుకూరి బాలకృష్ణ, ఉపాధి అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



వినుకొండ: జిల్లాస్థాయి పోటీలకుఆరు విభాగాల్లో ఆరుగురు ఎంపికైనట్లు పీఈటీ రాధాకృష్ణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో జప్రుల్లా పాల్గొని మాట్లాడుతూ, తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో120 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయ్యారని అందులో ఆరు విభాగాలల్లో ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. వ్యాసరచనలో సుధారాణి ఉప్పలపాడు, వక్తృత్వం యజ్ఞశ్రీ బొగ్గరం, పాటల పోటీలు వై.హేమలత వేల్పూరు, డ్రాయింగ్ ఎస్.కె.మస్తాన్ వినుకొండ కథలు సి.హెచ్.లక్ష్మయ్య ఇనిమెళ్ల, నాటికల్లో వేల్పూరు విద్యార్థులు ఎంపికవ్వగా వారిని ఎంఈవో అభినందించారు. రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఆత్మీయ కలయిక



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి తదితరులు

యడ్లపాడు: వంకాయలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వడ్డేపల్లి నరసింహ(రావు)రాజు నేతృత్వంలో తొలిసారిగా పార్టీ శ్రేణులతో ఆత్మీయ కలయిక ఏర్పాటైంది. మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు సోమవారం సంగం గోపాలపురంలో ఏర్పాటైంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పలువురు ప్రసంగించారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ అండగా నిలవాలని సూచించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కందుల శ్రీకాంత్, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి, నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, రూరల్ మండలం అధ్యక్షులు దేవినేని శంకరరావు, యడ్లపాడు మండల ఎంపీపీ పిడతల ఝాన్సీ దయాసాగర్, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి నరసింహ(రావు) జన్మదిన వేడుకల్ని పురస్కరించుకుని కేక్ కట్‌చేసి అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త బైపాస్ వద్ద గుర్తు తెలియని మృతదేహం



యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో, నూతన బైపాస్ రోడ్డు పక్కన ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందడం స్థానికులు గమనించారు. ఆదివారం రాత్రి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. యడ్లపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతిచెందిన వ్యక్తి వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉండొచ్చని, అతని శరీరంపై ఉన్న మాసిన దుస్తులు, అలాగే శారీరక పరిస్థితిని బట్టి గత కొన్ని రోజులుగా సరైన ఆహారం, నీరు లేకపోవడం వల్లే మరణించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తులో అతను స్థానికంగా యాచ కత్వం చేస్తూ జీవనం సాగించే వ్యక్తిగా గుర్తించి నట్లు తెలిపారు. మృతుడికి సోమవారం పంచనామా నిర్వహించిన అనంతరం చిలకలూరిపేట మున్సిపాలిటీ అధికారులకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు. ఈ ఘటనపై అనుమానస్పదంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

రోటరీ క్లబ్‌లకు పలు సేవా పురస్కారాలు



అవార్డులు అందుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం సభ్యులు

చిలకలూరిపేట: రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురంలకు పలు సేవా పురస్కారాలు లభించాయి. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన రోటరీ సంస్థ అవార్డుల కార్యక్రమంలో క్లబ్ సభ్యులకు ఈ అవార్డులు అందజేశారు. తోపుడు బండ్ల పంపిణీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ, పేద మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేటకు 15 అవార్డులు, రోటరీ క్లబ్ పండరీపురంకు 8 సేవా పురస్కారాలతో పాటు 10 ప్రోత్సాహక సర్టిఫికెట్లు లభించాయి. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షుడు ఆళ్ల వేమనరెడ్డి, రోటరీక్లబ్ ఆఫ్ పండరీపురం అధ్యక్షుడు వారణాసి శరత్‌కుమార్, ఆయా క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ గవర్నర్‌గా రాఘవయ్య

రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురంకు చెందిన పోలిశెట్టి రాఘవయ్య 2025–26 సంవత్సరానికి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ డ్రగ్స్ రవాణ నిందితులు అరెస్ట్



ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడిస్తున్న సీఐ బి సుబ్బానాయుడు

చిలకలూరిపేటటౌన్: బెంగళూరు నుంచి గుంటూరుకు అక్రమంగా మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న నిందితులు గుంటూరు బ్రాడీపేటకు చెందిన చల్లా గోపి, సంగడిగుంటకు చెందిన షేక్ ఫారుక్ సహా ఐదుగురిని చిలకలూరిపేట రూరల్ సీఐ బి సుబ్బానాయుడు నేతృత్వంలోని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.50 వేల విలువైన 25 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మీడియా సమావేశంలో సీఐ మాట్లాడుతూ నిందితులు బెంగళూరులోని డ్రగ్ సరఫరాదారుల నుంచి మాదకద్రవ్యాలను తీసుకువచ్చి, గుంటూరులో యువత మధ్య అక్రమ వ్యాపారం చేయడానికి ప్రయత్నించారని పోలీసులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వీరిని కోర్టుకు హాజరు పరిచినట్లు వెల్లడించారు.

తండ్రి మృతి కేసులో కుమారుడి అరెస్ట్

చిలకలూరిపేట టౌన్: తండ్రి మృతికి కారణమైన కుమారుడిని పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ చంబేటి రామకృష్ణకు తండ్రి శ్రీనివాసరావుతో వాగ్వాదం జరిగింది. గత మే నెల 8వ తేదీన కర్రతో దాడి చేయగా సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న శ్రీనివాసరావు తీవ్రగాయాలై మరుసటి రోజు మృతి చెందిన విషయం తెలిసిందే. శ్రీనివాసరావు తల్లి లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న రూరల్ ఎస్ఐ జి అనిల్‌కుమార్ ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు ఆధారంగా సోమవారం రామకృష్ణను అరెస్టు చేశారు. కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

పథకాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయండి

కేంద్ర జలశక్తి అధికారులు కర్లపు కిరణ్‌కుమార్, రేష్మపిళ్లై



సమీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వ అధికారులు

నరసరావుపేట: కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని కేంద్ర జలశక్తి అధికారులు కర్లపు కిరణ్‌కుమార్, రేష్మపిళ్లై కోరారు. జిల్లాలో కేంద్ర జలశక్తి ద్వారా అమలౌతున్న పథకాల తీరుతెన్నులను పరిశీలించేందుకు వచ్చిన వారు సోమవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. జలజీవన్‌మిషన్, నీటిలభ్యత స్థాయి, అమృత 2.0, కాంపా, చిన్ననీటిపారుదల పథకాలు, జిల్లా నీటియాజమాన్య సంస్థ ద్వారా చేపడుతున్న పథకాల పురోగతిని సమీక్షించారు. చేసిన పనుల తాలూకా ఫొటోలను ఆన్‌లైన్‌లో వెంటనే అప్‌లోడు చేయాలని కోరారు. డ్వామా పీడీ శంకర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ నమోదుచేయని వ్యాపారాలను గుర్తించాలి

కార్యాలయంలో జీఎస్‌టీపై సమీక్ష చేసిన జేసీ సూరజ్



జీఎస్‌టీపై సమీక్ష చేస్తున్న జేసీ, అధికారులు

నరసరావుపేట: జిల్లాలో జీఎస్‌టీ నమోదుచేయని వ్యాపారాలను గుర్తించి పన్ను పరిధిని విస్తరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారం కార్యాలయంలో జిల్లా స్థాయిలో జీఎస్‌టీ వసూళ్ల సమర్థ నిర్వాహణపై జేసీ అధ్యక్షతన సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. వివిధశాఖల మధ్య సమన్వయం చేసుకోవటం ద్వారా పన్ను పరిపాలన మెరుగుపడుతుందని, తద్వారా పన్ను వసూళ్లు సమర్థవంతంగా చేయవచ్చని పాల్గొన్న అధికారులు నిర్ణయించారు. దీనిలో ముఖ్యాంశాలు..మొండి బకాయిదారుల ఆస్తుల గుర్తింపుకు రెవెన్యూశాఖ, బ్యాంకు సహకారం ద్వారా పాత బకాయిలను వసూలుచేయటం, మైనింగ్ అక్రమ రవాణా ద్వారా ఎగవేసే పన్నును అరికట్టాలని, రాష్ట్ర పన్ను ఆదాయం పెంచేందుకు స్థానిక కొనుగోళ్లను తప్పనిసరి చేయాలని, జిల్లా స్థాయి అధికారులు వారి శాఖలలో టీడీఎస్ నిబంధన పాటించేలా చూడాలని, ఇంజనీరింగ్, పలు శాఖల నుంచి డేటా సేకరించి వృత్తిపన్ను పర్యవేక్షించాలని, మోసగాళ్లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసుశాఖ సహకారం తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని నిర్ధారించారు. దీనిలో గుంటూరు–2 జేసీ బి.గీతామాధురి, డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు, నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

మెడికల్ వ్యాపారికి శిక్ష ఖరారు

నరసరావుపేట టౌన్: అక్రమంగా ఔషధాలు నిల్వ చేసి ఎటువంటి రికార్డులను నిర్వహించకుండా కొనుగోలు రసీదులు చూపించనందుకు నిందితుడిపై నేరం రుజువు అవడంతో పట్టణంలోని పాతూరులో గల శ్రీరస్తు కళ్యాణమండపం వద్ద నివసించే మద్ది వెంకటమహేష్‌కుమార్‌కు ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష, రూ.55వేలు జరిమానా విధిస్తూ దిగువ కోర్టు విధించిన శిక్షను స్థానిక 13 వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఏస్.సత్యశ్రీ సోమవారం యధావిధిగా ఖరారు చేశారు. నిందితుడు అక్రమంగా ఔషధాలు కలిగి ఉండటంతో 2016లో అప్పటి నరసరావుపేట డ్రగ్ ఇనస్పెక్టర్ నిందితుడి స్థావరంపై దాడి చేశారు. అక్రమంగా ఔషధ నిల్వలు కలిగి ఉన్నట్లు గమనించి కేసు నమోదు చేశారు. కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువడంతో 2020 జనవరి 21న పై విధంగా స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టు తీర్పు ఇచ్చింది. నిందితుడు సదరు తీర్పుపై జిల్లా కోర్టులో అప్పీలు దాఖలు చేసుకున్నాడు. ఇరుపక్షాల వాదనలు విన్న జిల్లా అదనపు న్యాయస్థానం దిగువ కోర్టు తీర్పును యధావిధిగా ఖరారు చేసింది.